Registered No. HSE/49. [Price : Rs. 0.90 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 9] HYDERABAD, WEDNESDAY, MARCH 25, 2015.

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th March, 2015.

L. A. BILL NO. 9 OF 2015.

A BILL FURTHER TO AMEND THE FACTORIES ACT, 1948, IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH

Be it enacted by the Andhra Pradesh State Legislature in the Sixty-sixth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Factories (Andhra Pradesh Amendment) Act, 2015. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 2, ***Central Act 63 of 1948.***

2. In the Factories Act, 1948 (herein after referred to as the principal Act) in its application to the State of Andhra Pradesh, in section 2, in clause (m),-

(i) in sub-clause (i), for the word "ten" the word "twenty" shall be substituted;

(ii) in sub-clause (ii), for the word "twenty" the word "forty" shall be substituted.

Amendment of section 85.

3. In the Principal Act, in section 85, in sub-section (1), in clause (i) for the word "ten", the word "twenty" and for the word "twenty", the word "forty" shall be substituted respectively.

Amendment of section 105.

4. In the Principal Act, in section 105, for sub-section (1), the following shall be substituted namely :-

"(1) No Court shall take cognizance of any offence under this Act except on a complaint made by an Inspector with the previous sanction in writing by the State Government.

Addition of new section 106B.

5. In the Principal Act, in Chapter X, after section 106A, the following new section shall be added, namely :-

**"Compounding of offences.**

106B. (1) The State Government may, by notification, specify the offences which are committed for the first time, for compounding of such offences.

(2) The Stae Government may empower such officers or authorities to compound offences specified under sub-section (1) for such amount as may be specified which shall not exceed the maximum amount of fine fixed for the offence; and where the offence is so compounded ,-

(i) before the institution of the prosecution, the offender shall not be liable to prosecution, for such offence and shall, if in custody, be set at liberty ;

(ii) after the institution of the prosecution the compounding shall amount to acquittal of the offender.".

## STATEMENT OF OBJECTS AND REASONS

Under sub-clauses (i) and (ii) of clause (m) of section 2 of the Factories Act, 1948 "factory" has been defined as any premises, including the precincts thereof (i) wherein ten or more workers are working, or were working on any day of the preceding twelve months, and in any part of which a manufacturing process is being carried on with the aid of power, or is ordinarily so carried on, or (ii) whereon twenty or more workers are working, or were working on any day of the preceding Tweleve months, and in any part of which a manufacturing process is being carried on without the aid of power, or is ordinarily so carried on. Because of the existing limit, small units are also covered under the definitions of "factory". Due to increase in manufacturing activities by small units in the State the existing threshold limit of "ten" and "twenty" is proposed to be amended by "twenty" and "forty" respectively, so that establishing of small manufacturing units be promoted resulting in creation of more employment opportunities for workers. Consequently, the existing section 85 of the Act is also proposed to be amended.

In order to maintain uniformity in smaller cases and transparency in implementation the existing sub-section (1) of section 105 is proposed to be amended to the effect that cognizance of any offence shall be taken by the Court on complaint made by an Inspector after obtaining previous sanction in writing from the State Government.

Under the existing provisions of the Act, there is no provision for compounding of offences, resulting in higher number of prosecution cases. For speedy disposal of the cases and to minimize the number of litigation, it has been decided to empower the Government to categorize the offences for compounding offences which are committed for the first time and also to authorize such officer / officers to compound the offences specifying such amount, which shall not exceed the amount fixed for the offence.

The Bill seeks to give effect to the above decisions.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

# MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2) and 5 of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notifications issued, which are intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

KINJARAPU ATCHANNAIDU,
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Factories (Andhra Pradesh Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor to reserve the Bill for the consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**KINJARAPU ATCHANNAIDU,**
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 9వ శాసనసభ బిల్లు

## ఫ్యాక్టరీల చట్టము, 1948ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

1. (1) ఈ చట్టమును ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటుపిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఫ్యాక్టరీల చట్టము, 1948ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో, 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎమ్)లో,- 2వ పరిచ్ఛేదము నకు సవరణ. 1948లోని 63వ కేంద్ర చట్టము.

(i) ఉప-ఖండము (i))లో "పది" అను పదమునకు బదులుగా "ఇరవై" అను పదమును ఉంచవలెను.

(ii)) ఉప-ఖండము (ii)లో "ఇరవై" అను పదమునకు బదులుగా "నలభై" అను పదమును ఉంచవలెను.

85వ పరిచ్ఛేదము నకు సవరణ.

3. ప్రధాన చట్టములోని, 85వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (i)లో "పది" అను పదమునకు బదులుగా "ఇరవై" అను పదమును మరియు "ఇరవై" అను పదమునకు బదులుగా "నలభై" అను పదమును వరుసగా ఉంచవలెను.

105వ పరిచ్ఛేదము నకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 105వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా :-

"(1) రాష్ట్ర ప్రభుత్వము యొక్క వ్రాతపూర్వకమైన పూర్వ మంజూరీతో, ఇన్-స్పెక్టరు ద్వారా చేయబడిన ఫిర్యాదుపై తప్ప, ఈ చట్టము క్రింద ఏ న్యాయస్థానముగాని ఏ అపరాధమును సంజ్ఞేయము చేయరాదు.".

106-బీ అను కొత్త పరిచ్ఛేదమును అదనముగా చేర్చుట.

5. ప్రధాన చట్టములోని అధ్యాయము X లో 106-ఏ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా :-

"**అపరాధములను రాజీ చేయుట.**

106బీ.(1) మొదటిసారి చేయబడిన అపరాధములను రాజీ చేయుట కొరకు రాష్ట్రప్రభుత్వము అట్టి అపరాధములను అధిసూచన ద్వారా నిర్దిష్టపరచవలెను.

(2) అపరాధము కొరకు జరిమానాగా స్థిరీకరించబడిన గరిష్ట మొత్తమునకు మించకుండా, అట్టి మొత్తమును నిర్దిష్టపరచుటకు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దిష్టపరచబడిన అపరాధములను రాజీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము అట్టి అధికారులు లేదా ప్రాధికారులకు అధికారమీయ వచ్చును; మరియు ఆ విధముగా రాజీ చేయబడిన అపరాధము,-

(i) అభియోగమును ప్రారంభించుటకు ముందు, నిందితుడు అట్టి అభియోగమునకు తగని వాడైనపుడును మరియు అతను అభిరక్షలో ఉన్న యెడల అతనిని స్వేచ్ఛగా విడుదల చేయవలెను ;

(ii) అభియోగమును ప్రారంభించిన తరువాత రాజీ చేయుట వలన నిందితుడు, నిర్దోషిగా నిర్ధారించబడినట్లు అగును.".

## ఉద్దేశాలు - కారణాలు

ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (ఎమ్) లోని ఉప-ఖండములు (i) మరియు (ii)ల క్రింద "ఫ్యాక్టరీ"ని, దానికి ఆనుకొని ఉన్న ప్రాంతములతోసహా ఏవేని ప్రాంగణములను (i) పది లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు పని చేస్తున్నప్పుడు, లేదా గడచిన పన్నెండు నెలలలో ఏదేని రోజున పనిచేస్తున్నప్పుడు మరియు ఏదేని భాగములో యంత్ర శక్తి సహాయముతో తయారీ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు, లేదా సాధారణముగా ఆ విధముగా కొనసాగునపుడు లేదా (ii) ఇరవై లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికులు పని చేస్తున్నపుడు లేదా గడచిన పన్నెండు నెలలలో ఏదేని రోజున పని చేస్తున్నప్పుడు, మరియు ఏదేని భాగములో యంత్ర శక్తి సహాయముతో తయారీ ప్రక్రియ కొనసాగుతున్నపుడు లేదా సాధారణముగా ఆ విధముగా కొనసాగునపుడు దానిని "ఫ్యాక్టరీ"గా నిర్వచించడం జరిగినది. ప్రస్తుతమున్న హద్దుల వల్ల చిన్న యూనిట్లు కూడా "ఫ్యాక్టరీ" నిర్వచన పరిధిలోకి రావడం జరిగింది. రాష్ట్రంలో చిన్న యూనిట్ల ద్వారా జరిగే తయారీ కార్యక్రమాలు అధికమైనందున ప్రస్తుతము ఉన్న "పది" మరియు "ఇరవై" పరిమితిని వరుసగా "ఇరవై" మరియు "నలభై"గా పెంచుటకు ప్రతిపాదించబడినందున చిన్న చిన్న తయారీ యూనిట్లు ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి కల్పించేవిగా రూపొందించడం జరిగింది. తదనుసారంగా, ప్రస్తుతమున్న చట్టము యొక్క 85వ పరిచ్ఛేదమును కూడా సవరించుటకు ప్రతిపాదించడం జరిగింది.

చిన్న తరహా కేసులలో ఏకరూపతను సాధించేందుకు మరియు ప్రస్తుతమున్న 105వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) యొక్క అమలును పారదర్శకముగా అమలు చేసేందుకు దానిని సవరించడానికి ప్రతిపాదించడం జరిగింది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వము నుండి వ్రాతపూర్వకమైన పూర్వ మంజూరు పొందిన తరువాత ఇన్-స్పెక్టరు చేసిన ఫిర్యాదుపై న్యాయస్థానము ఏదేని అపరాధమును సంజ్ఞేయము చేయుటకు వీలు కలిగినది.

చట్టములో గల ప్రస్తుత నిబంధనల క్రింద, అపరాధములను రాజీ చేయుటకు ఎట్టి నిబంధన లేదు. అందుచే అభియోగపు కేసులు అధికమైనాయి. కేసులను త్వరగా పరిష్కరించేందుకు, వ్యాజ్యాల సంఖ్యను తగ్గించేందుకు మొదటిసారిగా చేసిన అపరాధములను సంజ్ఞేయము చేయడానికి మరియు అట్టి అపరాధము కొరకు స్థిరపరచిన మొత్తమునకు మించకుండా ఉండునట్టి మొత్తమును నిర్దేశిస్తూ అపరాధములను రాజీ చేయుటకు అట్టి అధికారి / అధికారులకు ప్రాధికారమిచ్చేందుకుగాను, ఆ అపరాధములను వర్గీకరించే అధికారమును ప్రభుత్వానికి ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

**కె. అచ్చెన్నాయుడు,**
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2) మరియు 5, అందులో నిర్దిష్టపరచిన విషయములకు సంబంధించి అధిసూచనలను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారము నిచ్చుచున్నది.

ఆ విధముగా జారీ చేయబడినట్టి అధిసూచనలు సాధారణముగా ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షములో ఉంచవలెను అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోబడి ఉండును.

కాబట్టి, ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణ స్వభావము కలిగి ఉండి, ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు, యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 254 (2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము బిల్లును ప్రత్యేకించుటకు గవర్నరుకు సమర్పించవలెను.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు,
యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

కె. సత్యనారాయణరావు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.